BIBLE Nestam

*Disciples of JESUS*

# ఆదికాండము

# అధ్యాయము 5

# తెలుగు బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

ఆది 5:1 ఆదాము వంశావళి గ్రంథము ఇదే. దేవుడు ఆదామును సృజించిన దినమున దేవుని పోలికెగా అతని చేసెను;

ఆది 5:2 మగవానిగాను ఆడుదానిగాను వారిని సృజించి వారు సృజించబడిన దినమున వారిని ఆశీర్వదించి వారికి నరులని పేరు పెట్టెను.

ఆది 5:3 ఆదాము నూటముప్పది యేండ్లు బ్రదికి తన పోలికెగా తన స్వరూపమున కుమారుని కని అతనికి షేతు అను పేరు పెట్టెను.

ఆది 5:4 షేతును కనిన తరువాత ఆదాము బ్రదికిన దినములు ఎనిమిదివందల ఏండ్లు; అతడు కుమారులను కుమార్తెలను కనెను.

ఆది 5:5 ఆదాము బ్రదికిన దినములన్నియు తొమ్మిదివందల ముప్పది యేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.

ఆది 5:6 షేతు నూట అయిదేండ్లు బ్రదికి ఎనోషును కనెను.

ఆది 5:7 ఎనోషును కనిన తరువాత షేతు ఎనిమిదివందల ఏడేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.

ఆది 5:8 షేతు బ్రదికిన దినములన్నియు తొమ్మిదివందల పండ్రెండేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.

ఆది 5:9 ఎనోషు తొంబది సంవత్సరములు బ్రదికి, కేయినానును కనెను.

ఆది 5:10 కేయినానును కనిన తరువాత ఎనోషు ఎనిమిదివందల పదునైదేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.

ఆది 5:11 ఎనోషు దినములన్నియు తొమ్మిదివందల అయిదేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.

ఆది 5:12 కేయినాను డెబ్బది యేండ్లు బ్రదికి మహలలేలును కనెను.

ఆది 5:13 మహలలేలును కనిన తరువాత కేయినాను ఎనిమిది వందల నలువది యేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.

ఆది 5:14 కేయినాను దినములన్నియు తొమ్మిదివందల పది యేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.

ఆది 5:15 మహలలేలు అరువది యైదేండ్లు బ్రదికి యెరెదును కనెను.

ఆది 5:16 యెరెదును కనిన తరువాత మహలలేలు ఎనిమిదివందల ముప్పది యేండ్లు బ్రదికి
కుమారులను కుమార్తెలను కనెను.
ఆది 5:17 మహలలేలు దినములన్నియు ఎనిమిదివందల తొంబదియైదేండ్లు; అప్పుడతడు
మృతిబొందెను.
ఆది 5:18 యెరెదు నూటఅరువది రెండేండ్లు బ్రదికి హనోకును కనెను.
ఆది 5:19 హనోకును కనిన తరువాత యెరెదు ఎనిమిదివందల యేండ్లు బ్రదికి కుమారులను
కుమార్తెలను కనెను.
ఆది 5:20 యెరెదు దినములన్నియు తొమ్మిదివందల అరువది రెండేండ్లు; అప్పుడతడు
మృతిబొందెను.
ఆది 5:21 హనోకు అరువది యైదేండ్లు బ్రదికి మెతూషెలను కనెను.
ఆది 5:22 హనోకు మెతూషెలను కనిన తరువాత మూడువందల యేండ్లు దేవునితో నడుచుచు
కుమారులను కుమార్తెలను కనెను.
ఆది 5:23 హనోకు దినములన్నియు మూడువందల అరువదియైదేండ్లు.
ఆది 5:24 హనోకు దేవునితో నడిచిన తరువాత దేవుడతని తీసికొనిపోయెను గనుక అతడు
లేకపోయెను.
ఆది 5:25 మెతూషెల నూటఎనుబది యేడేండ్లు బ్రదికి లెమెకును కనెను.
ఆది 5:26 మెతూషెల లెమెకును కనిన తరువాత ఏడువందల ఎనుబది రెండేండ్లు బ్రదికి కుమారులను
కుమార్తెలను కనెను.
ఆది 5:27 మెతూషెల దినములన్నియు తొమ్మిదివందల అరువది తొమ్మిదియేండ్లు; అప్పుడతడు
మృతిబొందెను.
ఆది 5:28 లెమెకు నూటఎనుబది రెండేండ్లు బ్రదికి ఒక కుమారుని కని
ఆది 5:29 భూమిని యెహోవా శపించినందువలన కలిగిన మనచేతుల కష్టము విషయములోను మన
పని విషయములోను ఇతడు మనకు నెమ్మది కలుగజేయుననుకొని అతనికి నోవహు అని పేరు పెట్టెను

ఆది 5:30 లెమెకు నోవహును కనిన తరువాత ఏనూట తొంబదియైదేండ్లు బ్రదికి కుమారులను
కుమార్తెలను కనెను.
ఆది 5:31 లెమెకు దినములన్నియు ఏడువందల డెబ్బది యేడేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.
ఆది 5:32 నోవహు ఐదువందల యేండ్లు గలవాడై షేమును హామును యాపెతును కనెను.